# <u>సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 12వ సర్వసభ్య సమావేశం. తేదీ.03-11-2019</u>

11వ వార్షిక సర్వసభ్య సమావేశం తర్వాత గడచిన సంవత్సరం లో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (SROWA) చేపట్టిన కార్యక్రమాల పై కార్యదర్శి నివేదిక:

గౌరవ సభ్యులకు నమస్కారం!

సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సింగరేణి రిటైర్డ్ అధికారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న విషయం మీకందరికీ విదితమే.

1. CMPS-1998 పెన్షన్ పెంపు,
2. సీపీఆర్ఎంఎస్ఇ అమలు,
3. 01-01-2007 తర్వాత రిటైర్ అయిన అధికారుల పీఆర్పీ మరియూ sccl ఎక్జిక్యూటివ్స్ డిఫైన్డ్ కాన్ట్రిబ్యూషన్ పెన్షన్ స్కీము అమలు.

## <u>CMPS-1998 పెన్షన్ పెంపు:</u>

a) పెన్షన్ విషయమై డిల్లీ హైకోర్ట్ లోని WP (C) 3118/ 2015 కేసు విచారణకు, ఫెడరేషన్ ఆఫ్ కోల్ ఇండస్ట్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జే.యెన్.సింగ్ గారితో పాటు క్రమం తప్పకుండా హాజరు కావడం. తదుపరి విచారణ తేదీ: 12-03-2020.
b) పెన్షన్ విషయమై AIACE (ALL INDIA ASSOCIATION of COAL EXECUTIVES) తో కలసి పనిచేయడం. AICPA (ALL INDIA COAL PENSIONERS ASSOCIATION) పిలుపు మేరకు 09-12-2019 నాడు డిల్లీ లో చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావడం.
c) CMOAI-sccl బ్రాంచ్ తో సత్సంబంధాలు కొనసాగిస్తూ కోర్టు ఖర్చుల కోసం వారి ఆర్థిక సాయం పొందడం.
d) కోల్ మైన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ తో కలసి పెన్షన్ సమస్య ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళడం.
e) తెలంగాణా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి KCR గారు 27-02-2018 రోజు శ్రీరాంపూర్ లో పెన్షన్ విషయంలో యిచ్చిన హామీని గుర్తు చేస్తూ పలుమార్లు సీయం ఆఫీస్ లో పనిచేస్తున్న శ్రీ.నర్సింగ్ రావు IAS గారిని కలవడం.
f) కోల్ మైన్స్ పెన్షన్ స్కీము ను సింగరేణి/రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించమని కోరడం.
g) CMOAI-SCCL బ్రాంచ్ మరియూ TGBKS యూనియన్ తో పెన్షన్ సమస్య చర్చించడం.
h) గౌరవ మంత్రివర్యులు శ్రీ. కొప్పుల ఈశ్వర్ గారిని పలుమార్లు కలిసి పెన్షన్ విషయం ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళమని, వారిని కలవడానికి సాయం చేయమని కోరడం జరిగింది.

i) రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాలలో పెన్షన్ విషయమై MP ల ద్వారా ప్రశ్నలు అడిగించడం, బొగ్గు శాఖ మంత్రిని కలవడం కోసం ప్రయత్నించడం జరుగుతుంది.

**<u>సీపీఆర్ఎంఎస్ఇ అమలు:</u>**

a) కార్పోరేట్ హాస్పిటల్స్ సేవలు పొందడంలో రిటైర్డ్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు CMO మరియూ డైరెక్టర్ PAW దృష్టికి తీసుకొనిపోయి పరిష్కారానికి కృషి చేయడం.

b) క్యాష్ లెస్ సౌకర్యం పొందడంలో వస్తున్న యిబ్బందులని పరిష్కరించమని పదే పదే విజ్ఞప్తి చేయడం జరుగుతోంది.

c) కోల్ ఇండియాలో ఉన్నట్టుగా CGHS విధానం అమలు చేయమని కోరడం.

d) కనీసం మూడు నెలలకొకసారి SROWA తో CPRMSE అమలు సమీక్షించమని కోరడం జరిగింది.

e) SCCL డైరెక్టర్ల తో CPRMSE అంశాలు ముఖాముఖి చర్చించడం జరిగింది.

**<u>01-01-2007 తర్వాత రిటైర్ అయిన అధికారుల పీఆర్పీ మరియూ sccl ఎక్జిక్యూటివ్స్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీము అమలు:</u>**

a) SCCL Executives Defined Contribution Pension Scheme—2007 అమలుకు SCCL బోర్డు June 2019 లో ఆమోదం తెలిపింది. Trust కూడా ఫార్మ్ ఐనది. LIC తో tie up, annuity providers నియామకం జరగవలసి ఉంది. డైరెక్టర్స్ మరియూ యితర అధికారులతో తరచూ మాట్లాడడం జరుగుతున్నది. బహుశా 2, 3 నెలలలో annuities రావడం మొదలు కావొచ్చు.

b) PRP arrears గురించి CMOAI-SCCL బ్రాంచ్ తో తరచూ follow up చేయడం జరుగుతున్నది.

**ఇతర అంశాలు:**

ప్రతి మూడు నెలలకొకసారి ఉత్తరాలు రాస్తున్నప్పటికీ రిటైర్డ్ సింగరేణి అధికారులు అధిక సంఖ్యలో SROWA లో సభ్యత్వం తీసుకోవడం లేదు. ఈ సమావేశానికి వచ్చిన మీరందరూ మీకు పరిచయమున్న రిటైర్డ్ అధికారులను సభ్యులుగా చేర్పించుటకు గట్టిగా ప్రయత్నించి మన అసోసియేషన్ ఆర్థిక పరిపుష్టికి చేయూతనిమ్మని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది దృష్టిలో పెట్టుకుని 'మాములు సభ్యత్వం', 'జీవిత సభ్యత్వం' అన్న రెండు రకాల సభ్యత్వం స్థానే 'జీవన సభ్యత్వం' మాత్రమే కొనసాగించాలని మానేజ్ మెంట్ కమిటీ తీసుకున్న నిర్ణయం, ఈ సర్వ సభ్య సమావేశం ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను. పరిపాలనా సౌలభ్యం కోసం పది మంది MC సభ్యుల సంఖ్యకు లోబడి ఒక 'జాయింట్ సెక్రటరీ (ADMN)' పోస్ట్ ను సృష్టిచడానికి ఈ సర్వసభ్య సమావేశం ఆమోదించ వలసిందని కోరుతున్నాను.

భవదీయుడు

(J.V.దత్తాత్రేయులు)